



# సిఎం ఔదార్యం తో పాదాలకు గ్రహణం మొర్రి కి శస్త్ర చికిత్స కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో జనవరి 3, ప్రభాతవార్త**

చిన్నారి కొల్నాటి మహేష్ వైద్య చికిత్స కు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత చిన్నారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వడం జరిగింది. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మహేష్ తల్లి దివ్యశాంతి, బంధువు వై. రామ్ కుమార్ కలెక్టర్ ను కలిసి పరిస్థితి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మెరుగైన వైద్యం అందచేసేలా ఎన్నో కార్యక్రమాల ని అమలు చేయడం జరుగుతోందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సిఫార్సు మేరకు కె. మహేష్ కు రెండు సంవత్సరాల వయస్సు లో కాలికి గ్రహణం మొర్రి శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాలు దాటిన నేపథ్యం లో మరో సారి శస్త్ర చికిత్స చేయడం ద్వారా పూర్తి స్థాయి కోలుకుంటారని తెలియ చేసిన మేరకు తదుపరి వైద్య చికిత్స కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా చొరవతో విజయవాడ గ్రహణం మొర్రి కి (కాలికి) శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. రెండేళ్ల తరువాత రావాలని డాక్టర్లు సూచించారని, ఆమేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి పరిస్థితి వివరించినట్లు, తగిన సహాయం చేయవలసినదిగా కలెక్టర్ ను కోరినట్లు మహేష్ తల్లి దివ్య శాంతి తెలిపారు. తన భర్త శ్రీను దినసరి కూలీ పనులు చేస్తుంటారని, తాము వేమగిరి లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మరోసారి మా బాబుకు వైద్యం చేయిస్తానని కలెక్టర్ పేర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పట్ల అపారమైన ప్రేమని కనపరచడమే కాకుండా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు మహేష్ బంధువు వై. రామ్ కుమార్ తెలిపారు. బాబు పరిస్థితి విని స్పందించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

**యానాం జనవరి 3, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానంలో అయోధ్యలో ఈ నెల 22న శ్రీ రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీరామ మందిరం ట్రస్ట్ నుంచి వచ్చిన శ్రీరామ మందిర చిత్రం, ఆహ్వాన కరపత్రం,అక్షింతలను బుధవారం స్థానిక మెట్టకూరు రామన్నకోడు గ్రామంలో పంపిణి చేసారు.భక్తులు భజన చేసుకుంటూ ప్రతి ఇంటింటికి తిరిగి అందజేశారు. అనంతరం చుట్టు ప్రక్కల గ్రామాలైన సీతమ్మ పేట,ఫిషర్మెన్ పేటలో పంపిణీ చేశారు.అక్షింతలు పూజ గదిలో పెట్టుకోవాలని,శ్రీరాముడు విగ్రహ ప్రాణప్రతిష్ట అయిన తర్వాత చిరస్సు పై వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు హారతులు ఇచ్చి అక్షింతలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రామన్నకోడు,పెద్దలు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ధనుర్మాస లక్ష తులసి పూజ

**అమలాపురం,జనవరి3,ప్రభాతవార్త.**

అమలాపురంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస లక్ష తులసి పూజ దేవతిలకుల భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట సత్యనారాయణ ఆచార్యులు, శ్రీనివాసుల విజయ గోపాల ఆచార్యులు స్వామి వారికి విశేష పూజలు చేసారు.విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం,అఖండదీపారాధన, కుంభపూజ,పంచ వాహన పంచామృతాభిషేకం,అలంకరణ, బాల భోగం నివేదన,గో పూజ, అగ్ని ప్రతిష్టాపన,తులసిపూజ, కుంకుమ పూజ తర్పణం, హోమం, పూర్ణాహుతి,శాంతి కళ్యాణం,సుందరకాండ పారాయణం,దీపాలంకరణ, నీరాజనం,మంత్రపుష్పం, ఆశీర్వచనాలు జరిపారు. దేవతిలకుల భక్త బృందం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పూజాధికాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భూ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ దూడల వెంకట విరీత దేవి ఫణి,ధనుర్మాస లక్ష తులసీ పూజ దేవ తిలకుల భక్త బృందం పాల్గొన్నారు.



# వైఎస్సార్ పెన్షన్ కానుక

## అవ్వాతాతల పెన్షన్ రూ.3,000 వరకు పెంపు

-ప్రతీ అవ్వా..తాత ముఖంలో చిరునవ్వు చూసే రోజు..

-పెన్షన్ల పెంపు-రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1 నుంచి 8 రోజులపాటు పండగ పెన్షన్ల పెంపు ఉత్సవాలు.

-సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి


9 లో






# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**గండేపల్లి జనవరి 3 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్.డా. ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకుంటున్నాము. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు అని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు అని వివరించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి నేడు మహిళలు విద్య అభ్యసించడానికి కారణభూతులు సావిత్రి బాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్. వి.సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎ. వానతి, గ్రంథాలయ విభాగాధిపతి కె. అశోక్ కుమార్, జాతీయ పర్యావరణ మిత్ర టి.గంగాధర్, కె,నాగబాబు, రమ్య,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన ట్రస్ట్ కు విరాళం.

## - శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యం అందజేత.

**ఆత్రేయపురం, జనవరి 3( ప్రభాతవార్త)**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సంబంధించిన వకుళా మాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి శ్రీ వెంకటేశ్వర వాసవి వాడపల్లి నిత్యాన్నదాన ట్రస్ట్ ప్రముఖ ఆర్యవైశ్య సంఘ నాయకులు శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా 10 లక్షల రూపాయలు చెక్కును అందజేసినట్లుఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామిని దర్శించిన అనంతరం తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు స్వామివారి ఫోటో అందజేశారు. ఈ సందర్భంగా భారీ విరాళం అందించిన ఆర్యవైశ్య సంఘ, ప్రముఖులు నాయకులు, కార్యకర్తలను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మన్యం భాను, ఆర్యవైశ్య



# అంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకు "రాపిడో"

## -పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 3 (ప్రభాతవార్త):**

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న లిఅంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకు "రాపిడో సంస్థ " యాభై శాతం రాయితీ( ఫిఫ్టీ పెరసెంట్) ను బైక్, టాక్సీ ఆటో లపై ప్రకటించినట్లు పరిషత్ అధ్యక్షులు డాక్టర్ .గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు రాపిడో సంస్థ తన సేవలు అందిస్తుందని, జనవరి 4 నుండి జనవరి 8 వరకు తెలుగు మహా సభల ప్రాంగణం నకు రాజమహేంద్రవరం పట్టణం నుండి సేవలు "ఎపి2024" కూపన్ కోడ్ ను ఉపయోగించి సేవలు పొందవచ్చని రాపిడో రైడ్ సంస్థ స్థాపకుడు గుంటుపల్లి పవన్ తెలిపారన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో సావిత్రిబాయి జయంతి

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 3**

అమలాపురం మండలం బండారులంక లో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో శ్రీమతి సావిత్రిబాయి 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభాకరరావు మాట్లాడుతూ భారతీయ సాంఘిక సంస్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని మహారాష్ట్రంలో జన్మించినా ఆమెకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ బంధుత్వం ఉందని. ఆమె మున్నూరుకాపు అని ఆమె 9వ ఏట జ్యోతిరావు పూలేని పెళ్లి చేసుకున్నారని. ఆమె నిరాక్షకురాలు చదువుకోలేదని భర్త జ్యోతిరావు పూలే శిష్యరికం లో విద్య నేర్చుకున్నారని. ఆమె ఆశయాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ,పిసిసి ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, పిసిసి జనరల్ సెక్రెటరీలు మాచవరం శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం..

## ఈ ఈ రవి కుమార్

**అమలాపురం టౌన్, జనవరి 3 ప్రభాతవార్త**

నేడు అమలాపురం మరియు సమీప మండల ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ పనులు కారణంగా తాత్కాలిక విద్యత్ సరఫరా అంతరాయం ఉండునని ఈ ఈ రవి కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజెశారు, 132 కెవి బస్సు లో ( పిటీఆర్ -%శ్రీ%పిటిఆర్ - %శ్రీశ్రీ%, పిటిఆర్ - %శ్రీశ్రీశ్రీ% కనెక్ట్ చేయబడిన బస్సు) అమలాపురం సబ్‌స్టేషన్‌లో నేడు అనగా 4 వ తేదీన ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లైన్ క్లియర్ పొందాలని ప్రతిపాదించబడింది. అల్లవరం మండల పరిధిలోని అల్లవరం సబ్ స్టేషన్, బెండమూరులంక సబ్ స్టేషన్,పేరూరు సబ్ స్టేషన్ ,టిడ్కకో మరియు దేవగుప్తంము సబ్ స్టేషన్. అమలాపురం రూరల్ మండల పరిధిలోని పేరూరు సబ్ స్టేషన్ విద్యుత్ అంతరాయం ఎర్పడును, 132 కెవి సబ్ స్టేషన్ లో మరామత్తులు జరుగును. ఇందు నిమిత్తం విద్యుత్ అంతరాయం ఏర్పడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నామని ఈ ఈ రవి కుమార్ తెలిపారు.

# సాగర్ పరిక్రమ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు

**యానం జనవరి 3, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం సాగర్ పరిక్రమ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పరుషోత్తమ్ రూపాల,ఎల్ మురుగన్, స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. సాగర్ పరిక్రమ పదో విడతలో భాగంగా బుధవారం సావిత్రి నగర్ ఫిషింగ్ ఆర్బర్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను సావిత్రి నగర్, గిరింపేట గ్రామ పెద్దలు మంత్రులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ యానంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కేంద్రమంత్రి రూపాల కి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మత్స్యకారులకు రెండు కోట్ల 80 లక్షల 98 వేల రూపాయలు చెక్కును మత్స్యకార మహిళలకు అందజేశారు. అనంతరం మత్స్యకారులకు ఇండియన్ బ్యాంకు ద్వారా ఏర్పాటు చేసిన కేసిసి లోన్లను మత్యకార్లకు మంత్రి రూపల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సెక్రటరీ నీతూ కుమారి , పరిపాలన అధికారి మునిస్వామి, యానం మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గొంతయ్య తదితరులు పాల్గొన్నారు.






# అల్లూరి కలెక్టర్ కు సమస్యలు పై అర్జీ

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాత వార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీలో రహదారి, జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇప్పించాలని బుధవారం పాడేరు లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు మండల వై ఎస్ ఆర్ సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగరమురళి కృష్ణ, మండల కో ఆ ప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు వినతిపత్రం ఇచ్చారు.. అరకు ఎంపీ గొట్టేటి మాధవిని కలిసారు. జడ్డంగి.. చిన్నయ్య పాలెం మీదుగా సింగంపల్లి రహదారి అత్య వసరమని సర్పంచ్ మురళీ కృష్ణ కలెక్టర్ కు వివరించారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు పాల్గొన్నారు




# శ్రీ భావనారాయణ స్వామి ఆలయం హుండీ ఆదాయం లెక్కింపు

**కాకినాడ రూరల్, జనవరి 3(ప్రభాతవార్త):**

మండలంలోని సర్పవరం గ్రామంలో కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయం హుండీ ఆదాయం బుధవారం లెక్కించగా 325362/రూపాయలు సమకూ రిందని ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు మీడియాకు తెలిపారు. కాకినాడ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి జొన్నాడ భీమశంకరం ఆధ్వర్యంలో లెక్కింపు ప్రారంభించారు. ఆలయ చైర్మన్ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి ఆదివారం స్వామివారి ఆలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు సూచనల మేరకు అన్న ప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందని , రానున్న మాఘమాసం మహోత్సవాలులో భాగంగా అన్నదానం పుల్ల చంద్రావు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పుల్ల చందు ఆధ్వర్యంలో నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఆలయంలో నిత్య అన్నదాన పథకాన్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జోకా సత్తిబాబు, ఘంటసాల బద్రీనారాయణ, పుల్ల వీర వెంకట సత్యనారాయణ, స్వాములు, ఘంటసాల సతీష్, పారాయణం భక్తులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు మహాసభలకు సత్య దేవుని రథం

**అన్నవరం ( శంఖవరం )జనవరి 3 ప్రభాతవార్త**

. రాజమండ్రి గైట్ కాలేజీ నందు నిర్వహించబడుచున్న ఆంధ్రప్రదేశ్ లితెలుగు మహాసభలకు సత్య దేవుని రథం తరలి వెళ్ళింది. నేటి నుండి ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న తెలుగు మహాసభల్లో శ్రీ స్వామి వారి రథం మరియు ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా జనవరి నాలుగో తేదీన తేదీన తాడేపల్లిగూడెం నందు శాంతి కళ్యాణంలో నిర్వహించుటకు కూడా రథం తరలి వెళ్ళింది. సాయంత్రం ఆలీ ఆవరణలో శాస్త్రవేత్తంగా పూజలు అనంతరం వాహనాలను పంపించారు



# జగనన్న హామీ గంటలో పరిష్కారం

## -తొమ్మిది మందికి రూ.13 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ

## -కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ జనవరి 3 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం కాకినాడ జిల్లా కాకినాడ పర్యటన సందర్భంగా పలువురి సమస్యలను వినడంతో పాటు తక్షణం వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను ఆదేశించారు. బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 8 మంది అర్జి దారులకు లక్ష రూపాయలు చొప్పున 8 లక్షల రూపాయలు, ఒకరికి ఐదు లక్షల రూపాయలు మొత్తం 13 లక్షల రూపాయలు చెక్కులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల వివరాలు తెలియ చేస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆమేరకు సిఎం ను కలిసిన 8 మందికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున రూ. 8 లక్షలు, ఒకరికి ఐదు లక్షల రూపాయలు మొత్తం 13 లక్షల రూపాయల చెక్కులను అందచెయ్యడం జరిగిందన్నారు. చెక్కులు అందుకున్న వారి వివరాలు.. మాస్టర్ జి. జయ సాయి వెంకట కిరణ్ అనే బాలుడుకు లక్ష రూపాయలు కిడ్నీ వ్యాధి చికిత్స కొరకు. కోట సత్య వెంకట సాయి జశ్విక్, 20 నెలల బాలుడుకు లక్ష రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం,జి సుష్మ శ్రీ , రెండు సంవత్సరాల బాలికకు లక్ష రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం,పత్తికాయల డేవిడ్ రోషన్ కులక్ష రూపాయలు వైద్య సహాయం నిమిత్తం. దూడ రవికుమార్ కు లక్ష రూపాయలు వైద్యసేవల నిమిత్తం.గని శెట్టి రూపాలక్ష్మి రెండు సంవత్సరాలు బాలిక కులక్ష రూపాయలు వైద్య సహాయం నిమిత్తం.మద్రిపూడి విశ్వేశ్వరరావుకు ఐదు లక్షల రూపాయలు వైద్య సహాయం నిమిత్తం.పటేలా కుష్మిత కుమారి మూడు సంవత్సరాల బాలికకు లక్ష రూపాయలు వైద్య సహాయం నిమిత్తం.గని శెట్టి కనకమహాలక్ష్మి, బాలికకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం నిమిత్తం సహాయం.అందించామని తెలిపారు.



# సాధారణ ఎన్నికల కోసం కౌంటింగ్ కేంద్రం

## స్ట్రాంగ్ రూం పరిశీలించిన :

## జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో జనవరి 3, ప్రభాతవార్త**

నన్నయ్య యూనివర్సిటీ లో రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల కు చెందిన కౌంటింగ్ కేంద్రం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను సంబంధిత అధికారులతో కలిసి ముందస్తుగా పరిశీలించడం జరిగిందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నన్నయ్య యూనివర్సిటీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పి. జగదీష్ , ఇతర అధికారులతో కలిసి కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం అధికారులతో అక్కడ చెయ్యవలసిన చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ సూచనలు చేశారు. నియోజక వర్గాల గదుల కేటాయింపు, ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే ఈ వి ఎం లు, వివి ప్యాట్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూం అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లి రూట్ మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొనిమ్యాప్ ను పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు మూడు అంచెల భద్రత, తదితర అంశాలపై కూలంకుషంగా క్షేత్ర స్థాయి పరిశీలన చెయ్యడం జరిగింది. కలెక్టర్ వెంట సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఆర్ ఎం సి కమిషనర్ కె. దినేష్ కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి , యూనివర్సిటీ సిబ్బంది, ఇతర నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, డి ఎస్పీ లు,సర్వేయర్లు, మండల స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# కత్తిపూడి లో వరుపులకు ఘన స్వాగతం.

**శంఖవరం, జనవరి 3, ప్రభాత వార్త**

ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకు బుధవారం కత్తిపూడి లో ఘన స్వాగతం పలికారు. అన్నవరం సత్యదేవని దర్శనం అనంతరం కత్తిపూడి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులకు స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గాబు గంగ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే వారసత్వంగా, ప్రజల ముఖాల్లో ఎల్లప్పుడూ సంతోషం కనిపించాలనే తపన మన ముఖ్యమంత్రి జగన్ ది అని, నిరంతరం సంక్షేమం అందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావు విజయం సాధించాలని గాబు గంగ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జిలకర విష్ణు తోట కృష్ణ గనిశెట్టి శ్రీను పోసిన బాబ్జి జిలకర లక్ష్మణరావు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



# రేవు శ్రీను కు మాతృ వియోగం...

## పలువురు సంతాపం....

**కోనసీమ బ్యూరో జనవరి 3, ప్రభాతవార్త**

రామచంద్రపురం వైసీపీ నేత, పప్పుల మసేను వెంకన్న(రేవు శ్రీను) మాతృ మూర్తి పప్పుల సూర్యకాంతం(92) వృధ్యాప్యం తో కోటిపల్లి లో మృతి చెందారు. ఈమె కు ఇద్దరు కుమార్తెలు, ఆరుగురు కుమారులు వున్నారు. ఆరవ కుమారుడు రేవు శ్రీను. సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మంత్రి చెల్లుబోయిన వేణు కోటిపల్లి చేరుకున్నారు.మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.రేవు శ్రీను, సాయి, గవరాజు తదితర సోదరులను, బంధువుల ను పరామర్శించారు. అంత్యక్రియల్లో తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. కాగా బుధవారం మంత్రి విశ్వరూప్, రామచంద్రపురం జనసేన నాయకులు పొలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు, టీడీపీ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు రాయపురెడ్డి సూరిబాబు, రాజా తదితరులు పరామర్శించారు. మండపేట వైసీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, శిరంగు శ్రీనివాస్ లు సంతాపం వ్యక్తం చేశారు. రేవు శ్రీను అనుచరులు మండపేట మునిసిపల్ కో అప్షన్ సభ్యులు సయ్యద్ రబ్బానీ రేవు శ్రీను మాతృమూర్తి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పలువురు టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు సంతాపం తెలిపారు.





Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రమాద బీమాతో కుటుంబానికి భరోసా

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 3 :**

ప్రమాద బీమాతో కుటుంబానికి అండగా ఉండటమే కాకుండా భరోసా దక్కుతుందని రంగాపురం పీఏసీఎస్ ఛైర్ పర్సన్ మామిళ్లపల్లి రాజారావు తెలిపారు. అమలాపురంమండలం రంగాపురం పీఏసీఎస్ వద్ద ఈనెల 3వ తేదీ నుంచి 10 వరకు జరగనున్న బీమా నమోదు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. తపాలా శాఖ, పీఏసీఎస్ సంయుక్తంగా పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీమాను నమోదు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. 18 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల లోపు వారే ఈ ప్రమాద బీమాకు అర్హులని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఈవో యొరుబండి శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

**యానం జనవరి 3, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది బుధవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న 42 మంది సిబ్బందికి 46 నెలలగా ప్రభుత్వం జీతాలు అందించక పోవడంతో ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో తక్షణమే ప్రభుత్వం స్పందించి తమకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ నినాదాలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో 46 నెలలుగా వేతనాలు అందించక పోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ పిల్లలకు స్కూల్ పీజులు కట్టకపోవడం, ఇంటి అద్దె కట్టలేకపోవడం, పండగ పూట పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని ఆవేదం వ్యక్తం చేశారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైన విధులకు ఆటంకం కలిగించకుండా కరోనా సమయంలో సైతం ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేసామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. తక్షణమే తమకు వేతనాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిబ్బంది కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అందోళన చేశారు వీరికి పలువురు సంఘీభావం తెలిపారు.




# ముస్లిం పేదలకు చీరలు పంపిణీ

**అమలాపురం టౌన్, జనవరి 03 ప్రభాతవార్త**

స్థానిక ముస్లిం వీధిలోని హజరత్ ఖ్వాజా బాబా దర్గా వద్ద 66. ఉరుసు ఉత్సవాలు 3 వ రోజు బుధవారము కూడా వైభవంగా జరిగాయి ముస్లింలు దర్గా వద్ద ఇమామ్ చే ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం మహిళలు చే గొప్ప కాంపిటీషన్ మిలాద్, జియారత్ ఫాతిహా, వచ్చిన మహిళలకు దర్గా కమిటీ బహుమతులు ఇచ్చారు. జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళకు ,భక్తులకు, చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు ఎండి.అమీర్,ఎండి బషీర్, బాషజన్, షరీఫ్, షేక్ కరిముల్ల బాబా, షఫీ, లింగొలు పండు, ఆర్ డి ఎస్ ప్రసాద్, డాక్టర్ కొప్పుల నాగ మానస, శేషు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శవనిత సావిత్రి బాయి పూలే

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాత వార్త**

ఆదర్శవనిత సావిత్రిబాయి పూలే అని రాజవొమ్మంగి ఏ. పి. ఆర్ బాలికొన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. బుధవారం రాజవొమ్మంగి ఏ. పి. ఆర్ బాలి కొన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, మహిళల అభ్యున్నతికి పోరాడిన ఆదర్శవనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. బాల్యవివాహాలు , అవిద్య, అస్పృశ్యతపై పోరాడిన దీరవనిత అని తెలిపారు. స్త్రీల ప్రగతి కోసం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం జీవితమంతా ధారబోసిందని అన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నైగాల్ గ్రామం లో జన్మించిన సావిత్రిబాయి కులమత బేధాలకు అతీతంగా సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో వీరబాబు, సత్తిబాబు, విజయ్ కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్ బాబు, అరుణ, శాంతి, దత్తు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చెయ్యాల్సిందే

## - తెదేపా ఇన్చార్జ్ బొడ్డు.

**సీతానగరం జనవరి 3 ప్రభాతవార్త.**



మండలంలో మునికూడలి ఇసుక రేవు నుంచి రైతుల భూములలో జరుపుతున్న అక్రమ ఇసుక రవాణా తక్షణమే నిలిపివేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. బుధవారం మునికూడలి గ్రామంలో పట్టాభూముల రైతులతో కలిసి ఇసుక రేవులో తవ్వకాలను పరిశీలించిన అనంతరం మునికూడలి వద్ద ప్రధాన రహదారి పై బైఠాయించారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ రైతులకు చెందిన పట్టా భూముల్లో రైతులకు కనీస సమాచారం కూడా లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని ప్రభుత్వ భూముల్లో తవ్వుతూన్నామని రైతుల భూముల్లో తవ్వడం ఏమిటని అన్నారు. పట్టా భూముల్లో తవ్వడం ఎట్టి పరిస్థితుల్లోనూ కుదరదని ఇప్పటివరకూ రైతులకు చెందిన అనేక ఎకరాల్లో తవ్వకాలు జరిపినదానికి సమాధానం చెప్పాలని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కనీస అనుమతులు లేకుండా మీటర్ల కొద్దీ లోటు తవ్వకాలు చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో కనీస పర్యావరణ అనుమతులు కానీ నిబంధనలు కానీ ఏమాత్రం పాటించకపోవడం దారుణమని, నదీ గర్భంలో పెద్ద పెద్ద యంత్రాలు దింపి పగలనక రాత్రనక యదేచ్ఛగా తవ్వకాలు జరపడం దారుణమని అన్నారు. సరైన హామీ ఇచ్చేవరకు నిరసన తెలుపుతామని రహదారి ప్రక్కనే నిరసన తెలుపగా సీఐ ఉమామహేశ్వరరావు, ఎస్సై చిరంజీవి, రెవెన్యూ శాఖ అర్ ఐ లక్ష్మి, వీఆర్వో లు నిరసన విరమించాలని చర్చించారు . ఈ కార్యక్రమంలో గెద్దం తిమ్మారావు, కాండ్రు శ్రీనివాసరావు, గద్దె సురేష్, చిట్టూరి రంగారావు, గూడపాటి బాబి, వలవల రాజా, అవిస్వామి, శశికళ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనముగా సావిత్రిబాయి పూలే జయంతి

**గండేపల్లి జనవరి 3 (ప్రభాతవార్త)**

సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు పరిణయ ఫంక్షనహాలో ఎంపి యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. పులి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర దళిత సేన జాతీయ అధ్యక్షులు రిటైర్డ్ ఐ ఐ ఎస్ అధికారి జె బి రాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొమ్మిదో ఏటనే వివాహం జరిగిందని వివాహం అనంతరం సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి వివక్షతను గ్రహించి మహిళలకు అన్ని రంగములలో ప్రాధాన్యత ఉండాలని విద్యాలయాన్ని స్థాపించి మహిళలకు విద్యను అందించారన్నారు. ఆ విద్యను అందించే సమయంలో ఎన్నో అవమానాలు పొందారని,ఆ అవమానాలు ఎదుర్కొని వితంతు వివాహం కోసం ఉద్యమించారని సత్యశోధక్ అను సంస్థను స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడినారని తెలిపారు.ఆమె జన్మదినం పురస్కరించుకుని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా పరిగణించారని అన్నారు.జననేత తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మెలగాలని అన్నారు అనంతరం వందమంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసి స్వీట్లు పంచినారు ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఇజ్జిన మల్లి వీరబాబు,దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు బూసి శ్రీదేవి ఉదయ భాస్కర్ అత్తవ పాల్గొని మాట్లాడినారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# కుటుంబాలను పరామర్శించిన "బత్తుల"

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 3 (ప్రభాతవార్త):**

రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం రఘుదేవపురం జనసేన పార్టీ నాయకులు దాసరి రమేష్ బాబాయ్ దాసరి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో వారి కుటుంబం సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, సీతానగరం మండలం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాలభైరవ హోమం

**అమలాపురం,జనవరి3,ప్రభాతవార్త**


ఆదిశేష నిలయము నందు కాలభైరవాష్టమి పురస్కరించుకుని లింగోలు పుల్లయ్య నాయుడు (విస్సు),వెంకట నరసాయమ్మ (శిరీష) దంపతులచే కాలభైరవ హోమం ప్రారంభమయ్యింది. కాలభైరవుడు అంటే కాలానికి అధి దేవత అని,కాలాన్ని తన ఆధీనం లో ఉంచుకున్నవాడు,కాలాన్ని శాసించేవాడు అని అక్షయపాత్ర వ్యవస్థాపకురాలు పోతురాజు నాగ కనకదుర్గ తెలిపారు.కాల అంటే తమస్సు,నలుపు లేదా చీకటి అర్థాలు ఉన్నాయని,చీకటి వైపుకు చంద్రుని ప్రయాణం అంటే అమావాస్య తిధికి వెళ్లే కృష్ణపక్షం లో వచ్చే బహుళ అష్టమి తిథులన్నీ కాలాష్టమిగానూ, మార్గశిరమాస బహుళ అష్టమిని కాలభైరవాష్టమిగా నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.కాలభైరవ అఖండ హోమం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మహాపూర్ణాహుతితో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



# అంగన్వాడీలపై ప్రభుత్వం అల్టిమేటం జారీ చేయడం, బెదిరించడం దారుణం

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్

**గోకవరం జనవరి 3 ప్రభాత వార్త**



తమ డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీలు ఆందోళన చేయడం వలన రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కారణంగా 23 రోజులుగా అంగన్వాడీ కేంద్రాలు మూత పడిపోవుట వలన బాలింతలు, గర్భిణీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మొండి వైఖరి మాని వారి న్యాయమైన కోర్కెలు (డిమాండ్లు) వెంటనే నెరవేర్చాలని గునిపే భరత్ డిమాండ్ చేశాడు. లబ్ధిదారులకు సకాలంలో పౌష్టికాహారం అందక బిడ్డ ఎదుగుదల మందగించి బలహీనంగ, అంగవైకల్యంగా ఉండడానికి అవకాశం ఉందని, బాలింతలు త్వరగా కోలుకోలేరని, బాల్యంలో సరైన ఆహారం అందకపోతే వారు జీవితాంతం బలహీనంగా, అనారోగ్యంగా ఉంటారని పేరెంట్స్ ఆందోళన పడుతున్నారని భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్స్, ఆయాలు పసిపిల్లలకు తల్లి తర్వాత తల్లులని , వారే తొలి గురువులని. పిల్లలు మరియు తల్లులు అంగన్వాడీలకు అలవాటు పడిపోయారని అలాంటి తల్లి పిల్లల బంధంను ఈ ప్రభుత్వం 23 రోజులగా విడదీసి, ఇబ్బందులకు గురిచేస్తుందని భరత్ ఆవేదన వ్యక్తం చేశాడు. సీఎం "ఆడుతా ఆంధ్రా" కార్యక్రమానికి ఖర్చుపెట్టిన వందల కోట్లలో కొంత అంగన్వాడీలకు ఇస్తే వారు డిమాండ్లు నెరవేరుతాయని భరత్ అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ఈ ప్రభుత్వం అంగన్వాడీలకు అల్టిమేటం జారీ చేయడం, బెదిరింపులకు దిగడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనం అని. అంగన్వాడీల డిమాండ్లు నెరవేరేవరకు టిడిపి, జనసేన అండగా ఉంటాదని భరత్ ప్రభుత్వాన్ని హెచ్చరించడ మైనది. రాబోయే రోజుల్లో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అంగన్వాడీలు డిమాండ్స్ అన్ని నెరవేరుస్తామని భరత్ అన్నారు.

# పనిచేసే నాయకుడు జగనన్న

## -నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం.. అందరిని ఆదరిస్తా..

## మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 3 (ప్రభాతవార్త):**



పనిచేసే నాయకుడు జగనన్న అని ఆయన ఆశీస్సులతో నియోజకవర్గంలో మరలా అడుగు పెట్టానని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి అందరినీ ఆదరిస్తానని మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం అన్నారు.జగ్గంపేటలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న నరసింహం నియోజకవర్గ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ ఆయన సతీమణి జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి ని వారి స్వగృహంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. అనంతరం తోట నరసింహం, ఆయన తనయుడు తోట శ్రీ రాంజీ నియోజకవర్గ నాలుగు మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని జగ్గంపేట ప్రధాన కూడలికి ర్యాలీగా వెళ్ళి వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట గ్రామదేవత రావులమ్మను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ నేను వచ్చేసాను ఎవరూ అధైర్య పడవద్దు ప్రభుత్వ పథకాలు అందరికీ సక్రమంగా అందించేలా చేసి సమస్యలు పరిష్కారం చేద్దామని హామీ ఇచ్చారు.పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ సమిష్టి గా కృషిచేయాలని తన మన బేధం లేకుండా చూసే బాధ్యతతో పనిచేస్తున్నారు.గతంలో నేను ఏవిధంగా మీ చల్లని ఆశీస్సులతో నియోజకవర్గంలో పనిచేసానో ప్రతీ ఒక్కరికీ తెలుసునని మరలా అదే విధంగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు, యస్ సి సెల్ రీజినల్ కో ఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్ వెస్లీ,అత్తులూరి సాయిబాబు, యస్ ఏ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.





